# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 02, జూన్ 2023 8 పేజీలు


## రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త*

జూన్ 2వ తేది నుంచి నిర్వహించ బోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌లు గురువారం పరిశీ లించారు.



2 లో..

కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్ర అవతరణ వేడుకల ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

## సమీకృత కలెక్టరేట్‌తో ప్రజలకు మరింత చేరువలో..
# ప్రభుత్వ సేవలు

**ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్కసుమన్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

మంచిర్యాల జిల్లాలో ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ప్రారంభించనున్న సమాకృత జిల్లా శాఖల కార్యాలయాల(కలెక్టరేట్) సముదాయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్ని మరింత చేరువలో ఉంటాయని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్కసుమన్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)బి.రాహుల్, డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ట్రేనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి సందర్శించారు.





వివరాలు 2 లో..

## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం
# చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




2 లో..

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలోని వరిధాననయం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, ఏ.ప్రేమ్‌కుమార్, తహసిల్దార్ వరిధాన్యం కొనుగోలు, రవాణా, ఇండ్ల పట్టాల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించడం ద్వారా వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## రైతు దినోత్సవానికి రైతు వేదికలను..
# సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**





2 లో..

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్నరైతు దినోత్సవంలో భాగంగా రైతు వేదికలను అందంగా అలంకరించి వేడుకలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

## సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన....
# మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

వివరాలు 2 లో..



సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సీఎం కేసీఆర్ ఈనెల 4న జిల్లాకు రానున్న నేపథ్యంలో ఎల్లపల్లి శివారు క్రషర్ రోడ్‌లో బహిరంగ సభ నిర్వహించే సభా ఏర్పాట్లను గురువారం రోజు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. బహిరంగ సభ వేదిక, ట్రాఫిక్, పార్కింగ్, హెలీప్యాడ్ ప్రాంతాలను సందర్శించి రూట్ మ్యాప్‌ను పరిశీలించారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి** :జిల్లాలోని వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, ఎ.ప్రేమ్‌కుమార్, తహసిల్దార్ వరిధాన్యం కొనుగోలు, రవాణా, ఇండ్ల పట్టాల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించడం ద్వారా వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యం త్రాగునీరు, నీడ వసతులు



కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత రసీదును రైతుకు అందజేయాలని వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో నమోదు చేయాలని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు టాకింగ్ చేసిన రైసు మిల్లులను తరలించాలని, గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో దాని ఉండకుండా రైసు మిల్లులకు, ఇంటర్మీడియట్ గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తీసుకువచ్చిన లారీల నుండి త్వరగా దిగుమతి చేసుకొని తిరిగి పంపించాలని తెలిపారు. లారీ ట్రాన్స్‌పోర్ట్ యజమానులు ధాన్యం తరలింపుకు అధికారులతో కలిసి పని చేయాలని సూచించారు. ధాన్యం విక్రయించి రైతుల ఖాతాలలో సంబంధిత సొమ్ము చెల్లింపులు త్వరగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జూన్2,3 తేదీలలో దరఖాస్తులు స్వీకరించి 4, 5 తేదీలలో పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని 6వ తేదీన పట్టాలు పంపిణీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్‌తో ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి** :మంచిర్యాల జిల్లాలో ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ప్రారంభించనున్న సమాకృత జిల్లా శాఖల కార్యాలయాల (కలెక్టరేట్) సముదాయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్ని మరింత చేరువలో ఉంటాయని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్కసుమన్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)బి.రాహుల్, డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ట్రేనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి సందర్శించారు. కలెక్టరేట్ భవనంలోని జిల్లా శాఖల కార్యాలయాలు, దరఖాస్తు దారులు వేచి ఉండే ప్రాంతాలు, భవన ప్రాంగణం, గార్డెనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం సేవలు అన్నింటిని ఒకే చోట అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమీకృత కలెక్టరేట్ భవనాలను చేపట్టడం జరిగిందని, జిల్లాలోని నస్పూర్‌లో ఏర్పాటు చేసిన సమీకృత కలెక్టరేట్‌లో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాలు ప్రజలకు చేరువులో ఒకే చోట ఉంటాయని, తద్వారా ప్రజల సమస్యల పరిష్కారం వేగవంతం జరుగుతుందని తెలిపారు.



ఈ నెల 9న కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్నందున జిల్లా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీసు శాఖఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయ సాధనకై అంబేద్కర్ వాదులంతా కృషి చేయాలని అంబేద్కర్ యువ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి అవునూరి లచ్చన్న పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బహుజనులు నేడు అంబేద్కర్‌ను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మాలేం చిన్నయ్య, దమ్మ నారాయణ, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, మజీ అధ్యక్షులు దొంత నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ముల్కల్ల రాందాస్, ఉపాధ్యక్షులుగా బైరం లింగన్న, చొప్పదండి రమేష్, వేముల ప్రేమ్‌సాగర్, కలలాల రమేష్, ప్రధాన కార్యదర్శి బైరం రవి, సమాయ కార్యదర్శి కత్తెరపాక రాజు, కోశాధికారి దాసరి దినేష్, ప్రచార కార్యదర్శి అవునూరి ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు ఆసాది బాలపోషం, సంస్కృతిక కార్యదర్శి మేకల బానేష్, మీడియా ప్రతినిధి అల్లంపల్లి రమేష్, గౌరవ సలహాదారులు ఆసాది పురుషోత్తం, లింగంపల్లి వెంకటేషన, బబ్బెర సుధాకర్, గుడిసెల రాజేశం పాల్గొన్నారు.

# ఉదయం నుంచే అటవి ప్రాంతానికి తునికాకు కూలీలు

హాజీపూర్, ప్రభాతవార్త

పల్లె ప్రాంతాల్లోని కూలీలకు తునికాకు సేకరణ మండుటెండల్లోను ఉపాధి కల్పిస్తుంది. ప్రతి రోజు ప్రజలు ఉదయాన్నే అటవీ ప్రాంతంలోకి వెళ్లి తునికాకు సేకరణలో నిమగ్న మవుతున్నారు.మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం



పెద్దంపేట్ గ్రామంలో తునికాకు సేకరణ చురుగ్గా సాగుతుంది. పెద్దంపేట్ పరిధిలో 100 బ్యాగుల సేకరణ లక్షనయంగా కాగా గత నెల మే 15వ తేదీ నుంచి కూలీలు తునికాకు సేకరణ, కట్టలు కట్టడంలో నిమగ్న మయ్యారు. ఇప్పటివరకు 50వేల తునికాకు సేకరణతో ఉపాధి లభిస్తుంది. యాభై ఆకుల కట్టకు రూ.3 చెల్లిం స్తుండగా, ఒక్కో వ్యక్తి రోజుకు 200 నుంచి 400 కట్టల ఆకు సేకరిస్తున్నట్లు సమాచారం. తద్వారా సుమారు రూ.600 మొదలు రూ.800 వరకు సంపాదిస్తు తన్నట్లు చెబుతున్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి** : జూన్ 2వ తేది నుంచి నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్‌లు గురువారం పరిశీలించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పనులు నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. వేడుకలను వైభవంగా నిర్వహించాలని కలెక్టర్, ఎస్పీలు పనుల ఏర్పాట్లపై చర్చించారు.

# సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** సీఎం కేసీఆర్ ఈనెల 4న జిల్లాకు రానున్న నేపథ్యంలో ఎల్లపల్లి శివారు క్రషర్ రోడ్‌లో బహిరంగ సభ నిర్వహించే సభా ఏర్పాట్లను గురువారం రోజు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. బహిరంగ సభ వేదిక, ట్రాఫిక్, పార్కింగ్, హెలీప్యాడ్ ప్రాంతాలను సందర్శించి రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. భద్రత బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులతో చర్చిం చారు. సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రివెంట ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ చైర్మెన్ చిలుక రమణ, ఇతర అధికారులు రాంకిషన్‌రెడ్డి, అల్లోల గౌతమ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# రైతు దినోత్సవానికి రైతు వేదికను సిద్ధం చేయాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి** :తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న రైతు దినోత్సవంలో భాగంగా రైతు వేదికలను అందంగా అలంకరించి వేడుకలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల రైతు వేదికను జిల్లా వ్యవసాయ అధికారి కల్పనతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న రైతు దినోత్సవంలో భాగంగా రైతు వేదికలలో రైతులను సమన్వయపరిచి రైతు ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో పెరిగిన సాగు విస్తీర్ణం, వినూత్న పంటల వివరాలు, రైతు నికర ఆదాయం పెరుగుదల, ఆసగునీటి సరఫరాను వివరిస్తూ కార్యక్రమం నిర్వహించి సంబంధిత గోడప్రతులు, కరప్రతులను పంపిణీ చేయాలని, ఉత్తమ రైతులను సన్మానించుకోవాలని, రైతులకు భోజనం ఏర్పాటు చేయాలని, ప్రతి రైతు వేదిక వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు జరగనున్న దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి

**- గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, దశాబ్ది ఉత్సవాల అబ్జర్వర్ శ్రీధర్**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*





జూన్ 2వ తేది నుంచి నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, దశాబ్ది ఉత్సవాలను అధికారులందరూ సమన్వయంతో పనులు నిర్వహించి విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, దశాబ్ది ఉత్సవాల అబ్జర్వర్ శ్రీధర్ అన్నారు. గురువారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, డిఎఫ్‌వో సునీల్‌తో కలిసి దశాబ్ది ఉత్సవాలపై జిల్లా, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదిన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంతోపాటు 22వ తేది వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. 21 రోజులపాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాలు, కార్యచరణ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని అమరవీరులకు నివాలులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా అభివృద్ధిపై ముఖ్య అతిథిచే ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖల స్టాళ్ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం చేయాలని తెలిపారు. 21 రోజులపాటు ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రకారం ప్రభుత్వ శాఖలతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజాప్రతినిధులు సమన్వయం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. గడిచిన 9 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిపై ప్రతీ గ్రామంలో ప్రచారం చేసేవిధంగా ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించాలని, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీల సంక్షేమం, దళిత బంధు పథకాలపై ప్రచారం చేయాలని తెలిపారు.

## బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

**- బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



అభం, శుభం తెలియని చిన్నారులతో బిక్షాటన చేయించే తల్లితండ్రులపైన కఠిన చర్యలు తప్పవని బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు అన్నారు. గురువారం సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) పరిసర ప్రాంతాల్లో పిల్లలతో బిక్షాటన చేస్తున్న తల్లితండ్రులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పసిపాపలకు ఎంతో భవిష్యత్తు ఉందని, వారి హక్కులను హరించి వారితో బిక్షాటన చేయించడం నేరమన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ.విజయలక్ష్మి ఆదేశాల మేరకు జల్లాలో ఉన్న బిక్షాటన చేసే బాల బాలికలను గుర్తించి వారికి పాఠశాలలో గాని, వసతి గృహాలలో గాని చేర్పించాలని ఆదేశించడంతో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి బాల, బాలికలందరినీ పాఠశాలలో చేర్పించనున్నట్లు ఆయన తెలిపారు. లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామానికి చెందిన గుమ్మడి నడిపెన్న, గంగాలక్ష్మి దంపతులు కలిసి వారి బాబుతో కనిపించడం జరిగింది. పోషణ భారమై తల్లితండ్రులు వారి పిల్లల్ని పోషించడం భారమైనట్లయితే తమకు అప్పగించాలని కోరారు. బాలల సంక్షేమ సమితి ఆదేశాలమేరకు పిల్లలకు మంచి విద్య వసతులు కల్పించి వసతి గృహంలో చేర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆ తల్లితండ్రులకు దత్తత ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

*ముథోల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదిన నిర్మల్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం, బహిరంగ సభ ఉంటుందని, మండలం నుంచి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రతీ గ్రామానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గం ప్రతీ గ్రామానికి ప్రత్యేక వాహనాలను ఏరఅ్పటు చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో పర్యటించిన మున్సిపల్ చైర్మెన్

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో గురువారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. రోడ్ నెంబ్ 6నందు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందికి వేలాడుతు ఉన్నాయని, విద్యుత్ పోల్స్, విద్యుత్ తీగల ద్వారా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడం, పలు సమస్యలను మున్సిపల్ చైర్మెన్‌కు పలువురు విన్నవించారు. మున్సిపల్ చైర్మెన్ అక్కడి ప్రాంతంను పరిశీలించి, సంబంధిత అధికారులకు తెలియజేసి, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో పట్టణంలోని వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీసవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త

## బీజేపీలో చేరిన వార్డు సభ్యులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన అధికార పార్టీ వార్డు సభ్యులు బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన అధికార పార్టీ వార్డు సభ్యులు కొప్పుల శ్రీను, నవీన్, మాజీ ఉప సర్పంచ్ తెడ్డు గోపాల్‌తో పాటు పలువురు నాయకులు గురువారం బీజేపీలో చేరారు. వారికి కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరడమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన

*ముథోల్, ప్రభాతవార్త :*



ముథోల్ మండల కేంద్రంలో వీడీసీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామ దేవత ఊరడమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం గ్రామస్థులు తెల్లవారుజామున మంగళ హారతులు, దొంతులు, భాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అర్చకుల మంత్రోచ్చరణల మద్య దేవతాపూజ, హోమం, ప్రాణ ప్రతిష్ట, హారతి నిర్వహించారు. మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు గుంజలోళ్ల నారాయణ, ఉపాధ్యక్షుడు ఆనందరావు పటేల్, కార్యదర్శి నారాయణ, కోశాధికారి మేత్రి సాయినాథ్, పోశెట్టి, గ్రామ సర్పంచ్ రాజేందర్, ఎంపిటిసి దేవోజి భూమేష్, మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్, మాజీ సర్పంచ్ అనీల్, సంగోళ్ల పోతన్న, ఇడేపోల్ల పోశెట్టి, ఒరుగంటి పోశెట్టి, ముదుగుల రాందాస్, భూమన్న, మేకల మధు, విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పెంబి మండల రైతులకు జీలుగు విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీలుగు పంటతో భూసారం పెరుగుతుందని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల శంకర్, గజేందర్, పెంబి మండల సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం పనిచేస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం

**-మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్**

మంచిర్యాల, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 9సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధ పనులు, పేద ప్రజల కోసం అమలు చేసి సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్ళడానికి బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టిన మహాజన సంపర్క్ కార్యక్రమంపై బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గత 9సంవత్సరాలలో మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి మహాజన్ సంపర్క్ కార్యక్రమం ద్వారా నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్ళి వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. జిల్లాలో మూడు బహిరంగ సభలు, 250 ఎంపీటీసీ, వార్డు కౌన్సిలర్ పరిధిలో ప్రజలతో సమావేశాలు, 1000 మంది ముఖ్యమైన వ్యక్తులతో సమావేశాలు, సోషల్ మీడియాతో ప్రభావితం చేసే వ్యక్తులతో సమావేశాలు, ప్రతి ఇంటికి మోదీ సాధించిన విజయాలు, యోగ దినోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత 9సంవత్సరాలలో మోదీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదప్రజల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. పేద ప్రజల కోసం ఉచిత రేషన్ బియ్యం, ఉచిత కరోనా టీకాలు, 5లక్షల రూపాయలు ఆరోగ్య భీమా పథకం అయుష్మాన్ భారత్, జన్‌దన్ బ్యాంక్ ఖాతాలు, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతుల ఖాతాల్లో ఏడాదికి 6వేల రూపాయలు, యూరియా పై సబ్బిడి వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. అదే విధంగా దేశ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ స్థాయిలో భారత దేశానికి గుర్తింపు తెచ్చిన ఘనత మోదీకే దక్కుతుందని అని అన్నారు. మంచిర్యాల జిల్లాలో చంద్రపూర్-మంచిర్యాల జాతీయ రహదారి పూర్తి చేశారని, మంచిర్యాల-విజయవాడ, మంచిర్యాల-ఆర్మూర్ జాతాయ రహదారి నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని అన్నారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి అమృత్ పథకంలో చేర్చారని అన్నారు. మంచిర్యాల జిల్లాలో మెడికల్ కళాశాల మోదీ జిల్లా ఒక్క మెడికల్ కళాశాల ఉండాలనే తీసుకువిచ్చిన పథకం ద్వారానే వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంచిర్యాల జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి రంగరావు, పెద్దపల్లి పురుషొత్తం, రజనిష్ జైన్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, తుల ఆంజనేకయులు, బండి మల్లికార్జున్, బోయిని హరికృష్ణా, మాడిపెల్లి సత్యం, పచ్చ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త

## వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో గురువారం గుర్లె పోచయ్య-సోంబాయి కుమారుడి వివాహ మహోత్సవానికి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు గుర్లె రమేష్ తేజశ్రీలను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చెర్మన్ కాసం శ్రీనివాస్, కోసిని గ్రామ సర్పంచ్ నగునూరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

## నేడు జర్నలిస్టుల నిరసన

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియూడబ్ల్యూజే-ఐజేయు) పిలుపుమేరకు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రహెమాన్, సంపత్ కుమార్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులు శుక్రవారం ఉదయం 11 గంటలకు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మిల్లర్లతో కుమ్మకైన ప్రభుత్వం

**- టిడిపి ఇంఛార్జీ శ్రీనివాస్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం రైస్‌మిల్లర్లతో కుమ్మకై రైతులను నిండా ముంచుతుందని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దపల్లి పార్లమెంటరి పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య ఆరోపించారు. ధాన్యం తూకం విషయంలో జరుగుతున్న మోసాలకు లారీల కొరతలో జాప్యానికి నిరసిస్తూ మంథని నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మార్కెట్ యార్డుల్లో ధాన్యం కుప్పలుపేరుక పోతున్నాయని వారు పేర్కొన్నారు. ఒక పక్క వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత వ్ం నిర్లక్ష్యం మూలంగా రైతులు నట్టేట మునిగే ప్రమాదం ఏర్పడిందన్నారు. జూన్ 2నుండి 22వరకు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతోటిఆర్ఎస్ పార్టీ చేస్తున్న హంగామా రైతుల విషయంలో ఎందుకు చేయటం లేదన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పాలిటెక్నిక్ స్టేట్ ర్యాంకర్‌ను అభినందించిన భూంరెడ్డి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్ర భుత్వం నిర్వ హించిన పాలిట ిక్నిక్ ప్రవేశ పరీక్షలో రాష్ర్ట స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన మంథని నియోజకవర్గం కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన చీర్ల ఆకాశ్‌ను సింగరేణి రిటైర్డు ఆఫీసర్ సంఘం నాయకుడు కొమ్మిడి భూంరెడ్డి గురువారం అభినందించారు. మారుమూల ప్రాంతానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన ఆకాశ్ రాష్ట్రస్తాయిలోర్యాంకు సాధించటం అభినందనీమన్నారు. భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి చేరుకుని పుట్టిన ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆయన అకాంక్షించారు. అదేవిధంగా ఉన్నత చదువుల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలో ఆకాశ్‌కు తగు సూచనలు చేశారు. ఆయన వెంట బండం వసంతరెడ్డి, రాంరెడ్డి, ఉడుముల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కుర్చీవేసి నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత అసెబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా కేసీఆర్ ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు కాలేదని కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు.ఖానాపూర్ మండలం కాంగ్రెస్ పారఆ్ట అధ్యక్షుడు దొనికెని దయానంద్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ పట్టణానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖానాపూర్ పట్టణంలో కుర్చీ వేసుకుని కుర్చుని సదర్మాట్ ప్రాజెక్టు నుంచి ప్రత్యేక సదర్మాట్‌ను తెప్పిస్తానని, ఖానాపూర్ పట్టణంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేస్తానని హామీలు ఇచ్చారు. కానీ ఇంత వరకు నెరవేరలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని సీఎం కేసీఆర్ నిర్మల్ జిల్లా పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర నాయకులు వెడ్మాబొజ్జు మాట్లాడుతూ గిరిజన బిడ్డలకు పోడు భూములు పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు అన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే జిల్లాలో అడుగుపెట్టనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట సత్యం, పాషా, అమానుల్లాఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేర కుల సంఘ భవనానికి భూమి పూజ

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ మేరకుల సంఘ భవానికి తమ్మచెరువుకట్ట వీధిలో గురవారం మేరకుల సంఘం నాయకులు భూమి పూజ నిర్వహిం చారు. వేదపండితుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ ్యవచనం, నవగ్రహాలపూజ, భూమిపూజ కార్యక్రమాన్ని వేదోక్తంగా నిర్వహించారు. పెండ్యాల తిరుమలయ్య మల్లీశ్వరి, గూడూరి రాజేందర్ సూరమ్మ, రాపర్తి సంతోష్ లక్ష్మి, మంతెన శంకరయ్య తార, మాడిశెట్టి సంతోష్ విజయలక్ష్మి దంపతులు పూజాకార్యక్రమంలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు. మేర కులస్తుల ఐక్యత కోసం ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం కోసం మేరుకల ఆత్మగౌరవం కోసం ఈ నిర్మాణాన్ని చేపట్టుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వికె రవితో పాటు మేర కులస్థులు పాల్గొన్నారు.

## నియంతృత్వ పోకడలకు పోతున్న బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదు

**- ప్రతాప రామకృష్ణ**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



నియంతృత్వ పోడకలకు పోతున్న బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో బిజెపి పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అగ్రహారం శేఖర్‌లు ఆవిష్కరించి, జై బిజెపి నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలోని చావడి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణను పాలిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పోకడలను అనుసరిస్తూ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కొలో ్పయిందని అన్నారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. యువత వివిధ పార్టీల నాయకులు చెప్పున్న మాటలకు డైవర్ట్ కావద్దని, దేశ భక్తిని చాటే నాయకులకే బిజెపిలో ప్రాధాన్యం ఉంటుందని, వెంకట్రావ్‌పల్లెలో అధికారికంగా కాషాయం జెండా ఎగురవేస్తామని అన్నారు. దశాబ్ధి ఉత్సవాలు జరుపడం కాదు మోడీ ప్రభుత్వాన్ని దేశంలో అధికారంలోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో రమేష్, పర్శ రాములు, బాల్ రెడ్డి, పద్మ రెడ్డి, కిషన్, మహేందర్, ఎలుకపల్లి రాజు, అరుణ్ కుమార్, ఎం.వెంకటేష్, శ్రీకాంత్, భాను చందర్, ఎన్.వెంకటేష్, భాస్కర్ రెడ్డి, సతీష్, నాయకులు, గ్రామ ప్రజలున్నారు.

# బడిబాట ద్వారా పిల్లల నమోదు పెంచండి

**- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి**

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

**-అన్ని శాఖల అధికారులతో సమావేశం**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*





ఈనెల 3 నుండి 17 వరకు జిల్లాలో నిర్వహించే బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు నమోదు పెంచాలని నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్లో విద్యాశ్ఖాఖ, ఐసీడిఎస్, బీసి వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ విభాగల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న ప్రజల మనస్తత్వానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు మార్చాలన్నారు. నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు దాడిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. జిల్లాలో తక్కువ విద్యార్థుల నమోదు ప్రక్రియ ఉన్న పాఠశాలల గుర్తించి వాటిలో చేరే విధంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ ప్రత్యేక ప్రణాళిక రూపొంచిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెంచాలని అన్నారు. బాలిక విద్య ప్రధాన్యతను తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో బాలబాలికల అందర్ని పాఠశాలలో చేర్పించారు. ఐదు సంవత్సరాలు దాడిన ఏ ఒక్కరు కూడా బడి బయట ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగం గా పాఠశాలలను అందంగా అలంకరిం చాలని సూచించారు. అలాగే ప్రత్యక ర్యాలీ నిర్వహించి అదులో ఆయా గ్రామన ప్రజలను కూడా భాగస్వా ములను చేయాలని అన్నారు. కరప్రతాల ద్వారా ప్రత్యేకంగా ప్రచారం చేయాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను గుర్తించే ప్రక్రియను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్ విద్యామిక విద్యాశాఖ అధికారి శ్రీధర్ సుమన్, బీసి వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ రెడ్డి జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి రబ్బాని, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరపాలి

*సిర్పూర్ (టి), ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని రైతు వేదికలో ప్రజా ప్రతినిధులు మండల అధికారులతో సమావేశంలో ఎంపిడిఓ రాజేశ్వర్, తహసీల్దార్ రియాజ్ అలీ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ఈనెల 2వ తేది నుండి 22వ తేదీ వరకు అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మొదటి రోజు అమరవీరులకు నివాళి, పథకావిస్కరణ ఉంటుందని, 3వ తేదీ రైతు దినోత్సవం సందర్భంగా కర్షకులతో కలిసి సహపంక్తి భోజనాలు ఉంటాయి. 8వ తేదీన మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న చెరువుల వద్ద చెరువుల పండగ సంస్కృతి హేలా చెరువు కట్టలపై భోజనాలు ఉంటాయి. ప్రతీ రోజు ఒక డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన కార్యక్రమం ఉంటుందని ప్రభుత్వ శాఖలన్నీ శాఖలకు సంబంధించిన కార్యక్రమంలో దినదినముగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఒక ఎంపిటిసి సోహెల్ హైమద్, ఇద్దరు సర్పంచ్‌లు హాజరయ్యారు. ఎంపిటిసి సోహెల్ మాట్లాడుతూ అధికార పార్టీ సర్పంచ్‌లు గాని ప్రజా ప్రతినిధులు ఎవరు హాజరు కాకపోవడం మూడవ తారీఖున జరగబోయే కార్యక్రమాన్ని బైకాట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు రైతులకు ఎలాంటి లబ్ది పొందడం లేదని రైతుల వద్ద నన్ను కొనుగోలుచేస్తున్న వరి ధాన్యాన్ని కాంటా రూపంలో నష్టపోతున్నారని ఎన్నిసార్లు అధికారుకలు తెలిపిన ఎవరు పట్టించుకోవడం లేదని రైస్ మిల్ యాజమానులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. రైతులకు లబ్ది పొందినాది కార్యక్రమం లేదని అందువల్లే మూడో తారీఖున జరగబోయే కార్యక్రమాన్ని బైకట్ చేస్తున్నామని తెలిపారు.

# ఆదర్శ కళాశాల ఇంటర్ ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

**-ఈనెల 3న నుండి 6వ తేదీ వరకు**

**ధృవపత్రాల పరిశీలన**

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 160 మంది విదనఆయర్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 3,5 మరియు 6వ తేదీలలో ఒరిజినల్ ధృవ పత్రాలతో (టిసి,బోనఫైడ్, పదో తరగతి మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 ఫోటోలు, పాటు 2 సెట్లు జిరాక్స్ కాపీలతో ధృవపత్రాలు పరిశ్శలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థులు అడ్మిషన్ రద్ద చేయబడుతుందని తెలిపారు. ఎంపిక జాబితాను కళాశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదే విధంగా 7వ తరగతిలో ఖాళీగా ఉన్న 1 సీటు మరియు 10వ తరగతిలో ఖాళీగా ఉన్న 2 సీట్లకు ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ఎంపికైన విద్యార్థులు 5 మరియు 6వ తేదీలలో ధృవపత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు.

# తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో నిర్లక్ష్యం వద్దు

**- గ్రామీణావృద్ధి అధికారి**

**సురేందర్**

*కౌటాల, ప్రభాతవార్త :*

రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఉత్సవాల్లో ఎక్కడ నిర్లక్ష్యం పనికిరాదని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జిల్లా ఇంచార్జి డిపిఓ సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో క్రమం తప్పకుండా దశాబ్ద ఉత్సవాలు జరపాలన్నారు. ఈ ఉత్సవాల్లో రైతులు, ప్రజలు, మహిళలు అన్ని కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్ల పూర్తవుతున్న తరుణంలో జరిగే సంబరాలు పండగ జరపాలన్నారు. ఇది ఏ ఒక్కరి కార్యక్రమం కాదన్నారు. రాష్ట్రం సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిభింబించేలా బతుకమ్మ, ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు. ప్రజలను, రైతులను సంబరాల్లో భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ సాయన్న, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఎంపిడిఓ నసురుల్లా ఖాన్, ఏపీఓ పూర్ణిమ, ఐకెపి ఏపిఎం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

# రైతు బంధుకు కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**-ఏఈఓ యువరాణి**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

రైతుబంధు పథకం కింద కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు బంధు పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ యువరాణి గురువారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. దరఖాస్తుల సమర్పణ తేదీ ఇంకా నిర్ణయించలేదని రైతులు మాత్రం జాప్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వానాకాలం సీజన్ కోసం రైతుబంధు పెట్టుబడి సాయం నిమిత్తం కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణను కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 2 నుండి నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, 3వ తేదీన వ్యాసరచన పోటీలు, 5వ తేదీన ఉపన్యాస పోటీలు, 6న పాటల పోటీలు, 7వ తేదీన నృత్య పోటీలు, 8వ తేదీన చిత్రలేఖనం, రంగోళి పోటీలు 9వ తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని కావున విద్యార్థులు ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ సూచించారు.

# విద్యార్థి హఠాన్మరణం

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో తొమ్మిదవ తరగతి చదువుకున్న దుర్గం ఉదయ్ కిరణ్ తన స్వగ్రామం ఉల్లిపిట్టలో గురువారం ఉదయం హఠాత్తుగా మరణించినట్లు బాలుర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ తమ పాఠశాల తరపున తక్షణ సహాయంగా పదివేల రూపాయలను ఉల్లిపిట్ట గ్రామమునకు వెళ్లి విద్యార్థి తల్లిదండ్రులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రేసు ఉపేందర్ పేరెంట్స్ కమిటి అధ్యక్షుడు దుర్గం వామన్, స్వేరో చునార్కర్ చైతన్య అధ్యాపకులు కోసరి మహేష్, సంతోష్, స్వామిలు పాల్గొన్నారు .

# కవుల నుండి కవిత్వానికి దరఖాస్తుల ఆహ్వానం

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 11న నిర్వహించే సాహిత్య దినోత్సవం పురస్కరించుకొని ఆసక్తిగల కవుల నుండి తమ స్వీయ కవితలను ఉత్తమ కవితల ఎంపిక కోసం ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి అశోక్ అక ప్రకటనలో పేర్కొన్నారు. కవులు ఈనెల 6వ తేదీ లోపు 20 వరుసలకు మించకుండా కవితలు రాసి, వ్యక్తిగత వివరాలను తెలియజూస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, తెలంగాణ అస్తిత్వం తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతి పైకవితలు రాయాలని, ఆ కవితలు ఏ పత్రికలో గాని ఇతరాత్రా మాధ్యమాల్లో గాని ప్రచురించబడలేదని ధ్రువీకరించాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

- బిఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్, అంకుశాపూర్, బస్వాపూర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్లను మంత్రి కేటిఆర్ ఆదాయ వనరుగా మార్చుకున్నాడని ఆరోపించారు. ఇక్కడి సంపదను దోచుకునుడు తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఫైర్ అయ్యారు. దోచుకోవడంలో పంచభూతాలను సైతం మంత్రి కేటిఆర్ వదలడం లేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు కానీ కల్వకుంట్ల కుటుంబంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగు ఉద్యోగాలు ఇచ్చుకున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండేందుకు సబ్బండ వర్గాలు కదలి వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీకి బీటలు పారుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. రైతుల వద్దు కొనకా, వడ్లకు సరైన మద్దతు ధర రాక అన్నదాతలు ఆగమవుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అప్రజాస్వామిక పాలనను చూసిన ప్రజలు విసిగిపోయారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, జిల్లా రైతు సెల్ కార్యదర్శి వెంకటొరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, రైతు సెల్ మండల అధ్యక్షులు పొన్నాల పర్శరాం, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు అధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాల నిర్వహణ

జిల్లా రైతుబంధు అధ్యక్షుడు గడ్డం నర్సయ్య

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాష్ట్ర అవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా రైతుబంధు సంఘం అధ్యక్షుడు గడ్డం నర్సయ్య అన్నారు. గురువారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గడ్డ నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవిర్భా వేడుకలను ఈ నెల 3న అన్ని రైతు వేదికలు వ్యవసాయ కేంద్రంగా వ్యవసాయ శాఖ అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను, ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు భీమా, తదితర పథకాల విశిష్టతను తెలియాజేసేలా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులందరితో కలిసి సామూహికంగా భోజనాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్ల వ్యవసాయ అధికారి భాస్కర్, గోపాల్‌రావు, లచ్చిరెడ్డి, రాజిరెడ్డి, సిరిసిల్ల పట్టణ రైతుబందు అధ్యక్షుడు అగ్గిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటీసీ విన్నపానికి స్పందించిన రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్

- ధాన్యాన్ని తరలించేందుకు కొనుగోలు కేంద్రాలకు లారీలు సరఫరా

- సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపిటిసి బైరినేని రాము

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము బుధవారం నాడు రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిటిసి విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించిన వారు జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు ఫోన్ చేసి కొనుగోలు కేంద్రాలకు లారీలు తరలించేలా చొరవ తీసుకోవాలన్నారు. అందులో భాగంగా గురువారం చిన్న లింగాపూర్ కొనుగోలు కేంద్రానికి రెండు లారీలను పంపించడం పట్ల ఎంపిటిసి రాము రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్‌సింగ్‌కు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు రవీందర్‌సింగ్ చూపిన చొరవపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండలశాఖ అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్ ఆధ్వర్యంలో పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి రామాగౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బీసీలకు గౌరవం దక్కుతుందంటే పర్శ హన్మాండ్లు ఘనత అని అన్నారు. బీసీల హక్కుల సాధనకై నిర్విరామంగా కృషిచేస్తున్న వ్యక్తి అని, బీసీలకు ఏ సమస్య వచ్చినా పోరాటం చేసే వ్యక్తి హన్మాండ్లు అని పేర్కొన్నారు. పర్శ హన్మాండ్లు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, బీసీ యువజన నేత నేరెళ్ల అనిల్‌గౌడ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, నాయకులు కనకయ్య, ఆకునూరి దేవయ్య, రంగు రాజు, ఒగ్గు బాలలింగం, సత్తయ్య, లింగం నరేష్, గుంటి వెంకటేష్, ప్రవీణ్, బండి

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

*రామగిరి-ప్రభాతవార్త*



రామగిరి మండలం బేగంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుభందు సమితి అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్ చేతుల మీదుగా భాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేశారు. బేగంపేట గ్రామానికి చెందిన సముద్రాల చంద్రయ్య అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా రూ:56,000 మంజూరయ్యాయి. జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు అతనికి గ్రామపంచాయతీ వద్ద చెక్కును అందించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ, సింగరేణి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిఎం లు ఆర్జీత్రీ, ఏపీఏ

*రామగిరి-ప్రభాతవార్త*



జూన్ 2వ తేది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, 5వ తేది సింగరేణి సంబరాలు రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరగనున్నాయి. వేడుకలకు సంభందించి స్టాల్స్, వంటలు చేసే స్థలం, భోజనాలు చేసే ప్రదేశాలను జిఎం ఆర్జీత్రీ ఎ.మనోహర్, ఏపిఏ జీఎం కే.వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. ఏర్పాట్లను ఘనంగా నిర్వహించడానికి సివిల్, ఎలక్ట్రికల్, పర్సనల్ తో పాటు సంభందిత అదికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం జి.రఘుపతి, పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్, ఫారెస్ట్ డీజీఎం బి.కర్ణ, డీజీఎం పద్మరాజు, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ ఈ.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు నిలయం తెలంగాణ

- ఎంపీపీ పడగల మానస

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ రమేష్, ఎంపిటిసి గుగ్గిళ్ళ లావణ్య ఆంజనేయులు, ఆర్‌ఐ మధు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి అధ్యక్షుడు, ముస్తాబాద్ మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం వృద్దులకు రజక సంఘం నాయకులు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కరాజు శ్రీనివాస్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీనివాస్, మహిపాల్, మల్లేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభకు మందకృష్ణ మాదిగ రాక

**-ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి రేగుంట కేశవరావ్ మాదిగ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఈనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు జిల్లా మహాసభల పర్యటనలో భాగంగా ఈనెల 6వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుందని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి రేగుంట కేశవరావ్ మాదిగ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మాదిగలు పెద్ద ఎత్తున ఈ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా కో కన్వీనర్ కాంబ్లే బాలాజీ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ పాలెపు గణేష్ మాదిగ, జిల్లపల్లి నవీన్ మాదిగ, ఎంఎస్పీ బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి దుబాక సుభాష్ మాదిగ పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి ఆశయాలు సాధించుకుందాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మున్నూరుకాపు సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి ఆశయాలు సాధించుకుందామని మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్ అన్నారు. గురువారం రోజు భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్ మాట్లాడుతూ సంఘ స్థలంలో సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే సంఘ భవనము నిర్వహిస్తామని కుల పెద్దలు వారి దృష్టికి తీసుకురాగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వపరంగా కూడా సహకారం తీసుకుందా మని అన్నారు. కుల సంఘాలు ఐక్యతతో ఉండి ఆశయాలను సాధించు కుందామన్నారు. సంఘానికి గ్రామ పంచాయతీ స్థలాన్ని పెద్దలు అందరూ సహకరించి ఇప్పించి



నందుకు గ్రామపెద్దలకు కృతజ్ఞతలు తెలుపు తున్నా మన్నారు. బాసరలో ఇటీవల మున్నూరుకాపు సత్రం కొరకు కొనుగోలు చేసిన స్థలం కొరకు మా వంతు ధన సహాయాన్ని అందిస్తామని తిమ్మాపూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎప్పుకోవడం జరిగింది. ఈ సమావేశానికి వచ్చిన పెద్దలందరికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భైంసా మండల సంఘం అధ్యక్షులు మంద లింగన్న, కుభీర్ మండల అధ్యక్షులు సిద్దంవార్ వివేకానంద్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, అధ్యక్షులు డి.రామేశ్వర్, పి.రాజేంధర్, గంగయ్య, పోతన్న, రంజిత్, గణేష్, ముత్యం, నవీన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి రమేష్, ఉప సర్పంచ్ నాకిడి రాజు, ఎంపిటిసి అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ సి.లస్మన్న, మాజీ ఎంపిటిసి భూమారెడ్డి, ఎస్.భూమన్న, డి.నరేంధర్, కె.శంకర్, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలి

**-ప్రజాప్రతినిధులను, ప్రజలు భాగస్వాములను చేయాలి**
**-పాఠశాలలు ప్రారంభించడానికి ముందు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయండి**
**-సంక్షేమమం, అభివృద్ధి వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలి**
**-స్థాయి సంఘాల సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని అందులో ప్రజాప్రతినిధుల, ప్రజలు భాగస్వాములు కావాలని జడ్ప చైర్‌పర్సన్ నల్లాల భాగ్య లక్ష్మీ పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు ఆమె అధ్య క్షతను బుధవారం జెడ్పీ సమావేశ మంది రంలో నిర్వహించారు. సమావే శానికి పలువురు అధికారుల గైరాహజరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముదస్తు అనుమతి తీసుకోకుండా రాకపోతే చర్యలు తప్పవని ఆమె హెచ్చ రించారు. రెండవ స్థాయి కమిటీ సమా వేశంలో గ్రామీణా భివృద్ధి, మూడవ స్థాయి కమిటీ సమా వేశంలో వ్యవసాయ రంగంలో చేపట్టిన అభివృద్ధి, 4వ స్థాయి కమిటీ సమావేశంలో జిల్లాలోని విద్యా, వైద్య విధానంపై, 5వ స్థాయి కమిటీ సమావేశంలో జిల్లాలోని మహిళ సంక్షేమమం, అభివృద్ధి ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించబడిన తేదీలలో తమ శాఖలలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.



**-వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉత్సవాలు జరపండి**
**--జెడ్పీటిసి ముత్తె సత్తయ్య**

రైతులు పండించిన పంట కొనుగోలు చేయ డంలో అధి కారులు పూర్తిగా విఫలమయ్యారని లక్షెట్టిపేట జెడ్పిటిసి ముత్తె సత్తయ్య మండిపడ్డారు. కల్లాలలో వరిధాన్యం రాశులుగా పోసుకుని నెలలుగా పడిగాపులు కాస్తున్నారని అన్నాడు. 40కిలోల బస్తాలో 5కిలోలు అద నంగా తూకం వేసి పట్ట పగలే రైతులను దోచు కున్నారని విమర్శించారు. రైతు వేదికల్లో కాకుండా కొనుగోలు కేంద్రాల్లో దశాబ్ది ఉత్సవాలు జరిపితే రైతులు సంతోష పడుతారని ఎద్దేవా చేశారు. సభ్యులు నిలదీస్తారని భయపడి గత నెల 5న జరిగే సమావేశం వాయిదా వేశారని విమర్శించారు. మిషన్ భగీరథ పథకం పూర్తిగా విపలమైందని అన్నాడు. పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నారు కానీ బోధించే ఉపాధ్యాయులు ఏరని ప్రశ్నించారు. లక్షెట్టిపేట మండలంలోని తలమడుగు(గిరిజన) గూడెంలోని గిరిజనులు ర్యాలీఘడ్‌పూర్ గ్రామంలో పత్తి ఏరబోతే అటవి అధికారులు వారిని అడ్డుకుంటున్నారని పేర్కొన్నాడు. జన్నారం జెడ్పిటిసి ఎర్రం చంద్రశేఖర్ మాట్లా డుతూ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులను అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం చేసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఫోన్ చేసినా అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నాడు. ఈ సమావేశంలో హాజీపూర్ జెడ్పీటిసి పుస్కూరి శిల్ప, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా ధికారి కె.నరేందర్, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఇ. శ్రీధర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఇ. శ్రీధర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల2 నుంచి 22 వరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేలా ప్రణాళికతో సాగాలన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సాగి పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. నటరాజ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, శిక్షణ సహాయ కలెక్టర్లు శ్రీజ, వికాస్‌మహాతో, ఏఎస్పీ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

# రెండవ రోజు పల్లె పల్లెకు రేఖక్క

ఉట్నూర్, ప్రభాతవార్త:



గురువారం పల్లెపల్లెకు రేఖక్క కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్ మండలంలోని సాలెవాడ గ్రామంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ పర్యటించారు. సాలెవాడ (బి) గ్రామ ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యకి ఎదురొచ్చి అవ్వతాతలు ఘన స్వాగతం పలికి మా ఇంటి ఆడబిడ్డ మా ఊరికి వచ్చిందని సంబరపడ్డారు. ఏ ఆపద వచ్చినా నేనున్నా మీకంటూ అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యేకి వారు పలు సమస్యలను దృష్టికి తీసుకొని రాగా తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని హస్నా పూర్ గ్రామంలో జరిగిన జన్నా రం హాస్టల్ తండా సర్పంచ్ బావమర్ది వివాహం జరగగా ఈ వేడుకకు ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన దుర్వ గంగారాం కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఏఆర్ఎస్ చిరు కానుక అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మందిర నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలం ఎడ్డూర్ గ్రామంలో శ్రీ మహాదేవ్ మందిర నిర్మాణానికి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎడ్డూర్ గ్రామంలో మందిర నిర్మాణానికి సీజీఎఫ్ నిధులు 34 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, స్థానిక సర్పంచ్ రేఖ లక్ష్మణ్ పటేల్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు



గోవింద్ పటేల్, బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ భోజారెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, సర్పంచ్ ఎర్రవ్వ దిగంబర్, ముత్తన్న, పోతన్న, రాజన్న, భోజారెడ్డి, పాల్గొన్నారు.